# Envoys of Thailand, Romania, Kazakhstan and Turkey present credentials to the President of India

July 07, 2021

## భారత రాష్ట్రపతికి తమ నియామక ధృవీకరణ పత్రాలను నివేదించిన థాయ్‌లాండ్, రొమేనియా, కజకిస్థాన్ మరియు టర్కీ రాయబారులు

జూలై 07, 2021

కింగ్‌డమ్ ఆఫ్ థాయ్‌లాండ్, రొమేనియా, రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్ మరియు రిపబ్లిక్ ఆఫ్ టర్కీలకు చెందిన రాయబారుల నియామక ధృవీకరణ పత్రాలను నేడు (2021 జూలై 7) జరిగిన వర్చువల్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు. నియామక ధృవీకరణ పత్రాలను నివేదించిన వారు:

1. గౌరవనీయ Ms. పటారట్ హాంగ్‌టాంగ్, కింగ్‌డమ్ ఆఫ్ థాయ్‌లాండ్ రాయబారి

2. గౌరవనీయ Ms. డానియెల్లా మారియానా సెజోనోవ్ టానే, రొమేనియా రాయబారి

3. గౌరవనీయ శ్రీ నుర్లాన్ జల్గాస్‌బయేవ్, రిపబ్లిక్ ఆఫ్ కజకిస్థాన్ రాయబారి

4. గౌరవనీయ శ్రీ ఫిరాత్ సునెల్, రిపబ్లిక్ ఆఫ్ టర్కీ రాయబారి

ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, కొత్తగా నియమించబడిన థాయ్‌లాండ్, రొమేనియా, కజకిస్థాన్ మరియు టర్కీ రాయబారులకు తన శుభాకాంక్షలను తెలియజేశారు. సంబంధిత దేశాలన్నింటితోనూ భారత్ సుహృద్భావ మరియు స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉందని అలాగే శాంతి మరియు సుసంపన్నత అనే ఉమ్మడి దృక్పథాల ఆధారంగా మన మధ్య సంబంధాలు పెనవేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు.

మనందరి ఆరోగ్యం, ఆర్థిక శ్రేయస్సుకు భరోసా కల్పించేవిధంగా కోవిడ్-19 మహమ్మారిపై పోరాటంలో ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన నిర్ణయాత్మకమైన మరియు సమన్వయంతో కూడిన చర్యల విషయంలో భారత్ ముందువరుసలో ఉందని రాష్ట్రపతి కోవింద్ నొక్కిచెప్పారు. 'ప్రపంచ ఔషధ భాండాగారం'గా నిలుస్తున్న భారత్, కోవిడ్-19పై ప్రపంచ పోరాటానికి మద్దతుగా అనేక దేశాలకు అత్యవసర ఔషధాలు, సామగ్రిని సరఫరా చేసి చేదోడుగా నిలిచిందని కూడా ఆయన పేర్కొన్నారు.

థాయ్‌లాండ్, రొమేనియా, కజకిస్థాన్ మరియు టర్కీ రాయబారులు తమ నాయకత్వాల తరఫున శుభాకాంక్షలను తెలియజేశారు అలాగే భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి తమ వంతు కృషిని కొనసాగిస్తామని వారు పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**జూలై 07, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.